క్లుప్తంగా

సత్కారం



సిబ్బందిని సత్కరిస్తున్న నవజీవన్‌రెడ్డి

వనస్థలిపురం: విజయదశమి సందర్భంగా హయత్‌నగర్ డివిజన్ పరిధిలోని సుభద్రానగర్‌లో కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బుధవారం శానిటేషన్, విద్యుత్, వివిధ శాఖల సిబ్బందిని సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి మాట్లాడుతూ.. కాలనీలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న సిబ్బందిని సత్కరించుకోవడం మన బాధ్యత అన్నారు.

వాహనాలకు పూజలు

చంపాపేట: చంపాపేట విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులకు అత్యవసర సేవలు అందించేందుకు ఉపయోగించే తొమ్మిది వాహనాలకు బుధవారం కర్మన్‌ఘాట్ ధ్యానాంజనేయ స్వామివారి ఆలయంలో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సరూర్‌నగర్ ట్రాన్స్‌కో ఎస్‌సీ రాజారంరెడ్డి, డీఈ రాజేందర్, ఏఈ శ్రీనివాస్ పాల్గొన్నారు.

రోడ్లపై వాహనాలు నిలుపొద్దు

హస్తినాపురం: రోడ్లపై అక్రమ పార్కింగ్‌లకు పాల్పడితే వాహనాలను సీజ్ చేస్తామని వనస్థలిపురం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ భూపతి గట్టుమల్లు హెచ్చరించారు. బుధవారం రాత్రి పోలీస్ స్టేషన్ పరిధిలోని విజయవాడ జాతీయ రహదారిపై ఆర్‌ఎస్ బ్రదర్స్ షాపింగ్ మాల్ దగ్గర సర్వీస్ రోడ్డుపై అక్రమంగా పార్క్ చేసిన వాహనాలను సీజ్ చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా గట్టుమల్లు మాట్లాడుతూ.. రద్దీ ప్రాంతాల్లో అక్రమ పార్కింగ్‌లు చేస్తే ఇబ్బందులు తలెత్తుతాయని రోడ్లపై వాహనాలను నిలపారాదన్నారు.

పదవీ విరమణ



జైపాల్‌రెడ్డిని సన్మానిస్తున్న ఆర్టీఓ కిష్టయ్య

మలక్‌పేట: మలక్‌పేట ఈస్ట్‌జోన్ ఆర్టీఏ ఆఫీస్‌లో విధులు నిర్వహించిన ట్రాన్స్‌పోర్ట్ కానిస్టేబుల్ మునికుంట్ల జైపాల్‌రెడ్డి పదవీ విరమణ చేశారు.మంగళవారం రాత్రి మూసారంబాగ్ ఆర్టీఏ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి మలక్‌పేట ఆర్టీవో లెక్కల కిష్టయ్య హాజరై మాట్లాడారు. జైపాల్‌రెడ్డి సేవలు ఆదర్శనీయమని, శేష జీవితాన్ని సుఖ సంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్‌జోన్ ఆర్టీఓ పురుషోత్తంరెడ్డి, డీటీసీ సదానందం, ఎంవీఐలు రమేష్‌బాబు, నరేందర్‌పాల్ సింగ్, రవీందర్ పాల్గొన్నారు.


లక్కీ డ్రా ద్వారా బహుమతులు

చైతన్యపురి: దసరా సందర్భంగా ఆర్టీసీ ప్రయాణికులకు లక్కీ డ్రా ద్వారా బహుమతులు అందజేయనున్నట్లు దిల్‌సుఖ్‌నగర్‌లోని హైదరాబాద్–2 డిపో మేనేజర్ కరుణశ్రీ తెలిపారు. గత నెల 27 నుంచి ఈ నెల 6వ తేదీ మధ్యలో సెమీడీలక్స్, డీలక్స్, సూపర్ లగ్జరీ, అన్ని ఏసీ బస్సులలో ప్రయాణించిన వారు తమ టికెట్‌ను బస్టాండ్‌లో ఉన్న లక్కీ డ్రా బాక్సుల్లో వేయాలన్నారు. ఈ నెల 8న లక్కీ డ్రా తీసి మొదటి బహుమతి రూ. 25 వేలు, రెండవ బహుమతి రూ. 15 వేలు, మూడవ బహుమతి రూ. 10 వేలు అందజేస్తామన్నారు.

ఘనంగా సప్తశతి చండీహోమం

ఎల్‌బీనగర్: తత్వం చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు పశర్లపాటి బంగారయ్య శర్మ నేతృత్వంలో ఎల్‌బీనగర్‌లోని సువర్ణ భారతీ గోశాలలో బుధవారం సప్తశతి చండీహోమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బంగారయ్య శర్మ మాట్లాడుతూ.. ప్రతి మనిషి ఎదుర్కొనే కష్టాలు, బాధలను తొలగించేది ఒక్క చండీ హోమం మాత్రమేనని, దీని మహిమ అనిర్వచనీయమైనదన్నారు. హోమంలో హైకోర్టు జడ్జిలు ప్రవీణ్‌కుమార్, మొహియుద్దీన్ ప్రముఖ సామాజిక వేత్త టీ.రమేశ్‌గుప్తా, బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యురాలు గీతామూర్తి, కళ్యాణి పాల్గొన్నారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ల అప్పగింత



నాగోలు: ఇటీవల నాగోలు పోలీస్ స్టేషన్ పరిధిలో పోగొట్టుకున్న 32 మంది సెల్‌ఫోన్లను బుధవారం సీఐ మక్బూల్‌జానీ అందజేశారు. ఈ సందర్భంగా మక్బూల్ జానీ మాట్లాడుతూ.. దేశ వ్యాప్తంగా ఎక్కడా సెల్‌ఫోన్ పోగొట్టుకున్నా సీఈఐఆర్ యాప్ ద్వారా కనుగొనే అవకాశం ఉంటుందన్నారు. సెల్‌ఫోన్ పోగొట్టుకున్న వారు సైబర్ క్రైమ్ ద్వారా ఫిర్యాదు చేస్తే సీఈఐఆర్ వెబ్‌సైట్ కేసు రిజిస్టర్ అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాగోలు క్రైమ్ ఎస్సై నర్సింహా, శివనాగప్రసాద్, క్రైమ్ సిబ్బంది సుభాష్, సాయిశ్, శ్రీకాంత్, హిమబిందు పాల్గొన్నారు.



వీవీనగర్ కాలనీలో పూజల్లో పాల్గొన్న త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి



ప్రభాత్‌నగర్ కాలనీలో పూజల్లో పాల్గొన్న మాజీమంత్రి హరీశ్‌రావు



చైతన్యపురిలో అమ్మవారి పూజలో పాల్గొన్న బండా సురేందర్‌రెడ్డి

ధన్యోస్మి.. దుర్గామాత

దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఎల్‌బీనగర్, మలక్‌పేట నియోజకవర్గాల్లో వైభవంగా నిర్వహించారు. వివిధ ప్రాంతాల్లోని ఆలయాలు, మండపాల్లో ప్రతిష్టించిన అమ్మవారిని భక్తులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఆయా మండపాల వద్ద నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాలతో అమ్మవారి మండపాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి.

– ఎల్‌బీనగర్, మలక్‌పేట జోన్ల బృందం



శ్రీపోచమ్మ దేవాలయంలో పూజల్లో పాల్గొన్న నిర్వాహకుడు శ్రీధర్ ముదిరాజ్



కందిపప్పుతో నాగార్జున రాము వేసిన చిత్రం



నాగోలు జనప్రియ కాలనీలో పూజలో పాల్గొన్న నాగోలు కార్పొరేటర్ చింతల అరుణ



వాగాప్రి దుర్గామాత మండపంలో పూజల్లో పాల్గొన్న ఆలయ కమిటీ చైర్మన్ అశోక్



పూజలో పాల్గొన్న వంగా మధుసూదన్‌రెడ్డి



మాతామైదాన్‌లో పల్లకీలో ఊరేగిన అమ్మవారు



అమ్మవారి పూజల్లో పాల్గొన్న కోట్ల శ్రీనివాస్, జంగం శ్వేతామధుకర్‌రెడ్డి



విజయదుర్గామాతను దర్శించుకున్న సింగిరెడ్డి స్వర్ణలతారెడ్డి, లక్ష్మణ్ ఠాకూర్



గ్రీన్‌హిల్స్ కాలనీలో అమ్మవారి పూజలో పాల్గొన్న చిలుక మధుర ఉపేందర్‌రెడ్డి



కొత్తపేట శ్రీ ప్రసన్న మహంకాళి దేవాలయంలో అమ్మవారి పూజలో పాల్గొన్న కార్పొరేటర్ పవన్‌కుమార్



హైదరాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ చేకోలేకర్ లక్ష్మీశ్రీనివాస్‌ను సన్మానిస్తున్న కాలనీవాసులు



జైమాతాదీ అసోసియేషన్ వద్ద.. త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి, అడ్వకేట్ ప్రవీణ్‌యాదవ్ పూజలు

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి



విద్యార్థులతో ఉప్పల శ్రీనివాస్‌గుప్తా

నాగోలు: విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా అన్నారు. నాగోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పీడీ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో ఉప్పల్ జోన్ స్థాయి నుంచి 69 విద్యార్థులు వాలీబాల్, కబడ్డీ నుంచి అండర్ 14, 17 బాయ్స్, గర్ల్స్ జిల్లాస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. బుధవారం నాగోలు ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహించిన అభినందన సభలో శ్రీనివాస్‌గుప్తా పాల్గొని విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం లక్ష్మి దేవి, ఉపాధ్యాయులు శ్రీనివాస్‌యాదవ్, పద్మావతి, మహేందర్, మమత తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీవారి బ్రహ్మోత్సవాలు



హోమంలో పాల్గొన్న భక్తులు

వనస్థలిపురం: వనస్థలిపురం సచివాలయనగర్‌లోని పద్మావతీ సమేత వేంకటేశ్వరస్వామి దేవాలయంలో శ్రీవారి బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. 8వ రోజు బుధవారం ఉత్సవ మూర్తులకు అభిషేకం, లక్ష్మీ నారాయణ హోమం, సూర్యప్రభ వాహనంపై తిరువీధి ఉత్సవం, శ్రీవారి కళబుూ్ మహోత్సవం, అన్నప్రసాద వితరణ, సాయంత్రం చంద్రప్రభ వాహనంపై తిరువీధి ఉత్సవం, బ్రహ్మశ్రీ మాచిరాజు కిరణ్‌కుమార్‌చే ప్రవచన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ గౌరవ చైర్మన్ రంగినేని వెంకట్రావు, చైర్మన్ కే.లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, కోశాధికారి శ్రీధర్, సంయుక్త కోశాధికారి రామలక్ష్మి పాల్గొన్నారు. జనప్రియహోమ్స్ కాలనీలోని శ్రీ గోదా పద్మావతీ సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో శ్రీవారి బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. బుధవారం 108 కలశాలతో స్వామివారికి అభిషేకం, సహస్రనామహవనం, బలిహరణం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండర్, చైర్మన్ పీ.వీ.నర్సింహా రావు, కార్యదర్శి మహేష్‌బాబు, ప్రధాన అర్చకులు వరదాచార్య స్వామి పాల్గొన్నారు.

వికలాంగుల బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయాలి

చాదర్‌ఘాట్: వికలాంగుల బ్యాక్‌లాగ్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని ఉదయ్ టీం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.శ్రీనివాసులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు బుధవారం సంఘం సభ్యులు ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శారీరక వికలాంగులకు రోస్టర్, ఇంటర్‌చేంజ్ సౌకర్యం కల్పించాలని పోలీస్ విభాగంలో వికలాంగులకు 4 శాతం రిజర్వేషన్ అమలు చేయాలన్నారు. వికలాంగులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఉద్యోగావకాశాలు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో సంఘం సభ్యులువీరేష్, మల్లు, శ్రవణ్, అంజయ్య, రమేష్ పాల్గొన్నారు.



వేం నరేందర్‌రెడ్డికి వినతిపత్రం ఇస్తున్న ఉదయ్ టీం సభ్యులు

వరద బాధితులకు బియ్యం పంపిణీ



మలక్‌పేట: వరద బాధితులకు మూసారంబాగ్ శాలివాహననగర్ పాఠశాలలో బుధవారం ఎమ్మెల్యే బలాల బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..బాధితులను ఆదుకోవడానికి ప్రభుత్వంతో పాటు మజ్లిస్ పార్టీ ముందుంటుందన్నారు. సైదాబాద్ తహసీల్దార్ జయశ్రీ, డిప్యూటీ తహసీల్దార్ కిరణ్‌కుమార్, వీఆర్వో జగదీష్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బొక్క మధుసూదన్‌రెడ్డి, స్థానిక నాయకులు రాంచందర్, సంపత్ ఉన్నారు.

5 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి



నాగోలు: రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తున్నట్లు జీవో– 9 ద్వారా ప్రకటన చేశారని ఇందులో సంజార జాతులకు ఐదు శాతం అమలు చేయాలని సంఘం రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ శ్యామల యాదగిరి వంశరాజ్ డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్స్ జనాభా దమాషాగా వర్గీకరణ ద్వారా ఇస్తే సంచార కులాలకు కూడా అవకాశం ఉంటుందన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ జాబితా నుంచి సంచార జాతి కులాలను ప్రత్యేక గ్రూప్ చేసి విద్యా, ఉద్యోగాలలో ప్రత్యేకంగా సంచార జాతి కులాలకు ఐదు శాతం అవకాశం కల్పిస్తానని హామీ ఇచ్చారని గుర్తు చేశారు.

బాలుడిపై దాడి కేసులో నిందితుడి రిమాండ్

చైతన్యపురి: పెంపుడు కుక్కను బెదిరించినందుకు ఓ బాలుడిపై దాడి చేసిన కేసులో ప్రధాన నిందితుడు లంకా లక్ష్మీనారాయణను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఇన్‌స్పెక్టర్ సైదిరెడ్డి తెలిపారు. కోదండరాంనగర్ కాలనీకి చెందిన దాసరి సాయి (15) స్నేహితుడితో కలిసి క్రీపాయింట్‌కు వెళుతుండగా అదే కాలనీలో ఉంటున్న లంక లక్ష్మీనారాయణకు చెందిన పెంపుడు కుక్క సాయి అతని స్నేహితుడి వెంట పడింది. దీంతో బయపడిని వారు రాయి తీసుకుని కుక్కను బెదిరించడంతో ఇంట్లోకి వెళ్లింది. తమ కుక్కను బెదిరించాడని లక్ష్మీనారాయణ అతని కుమారుడు సాయిపై దాడి చేయడంతో అతడి మెడపై గాయాలు కాగా ఎడమ చేయి విరిగింది. బాధితుడి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు బుధవారం నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. మరో నిందితుడు పరారీలో ఉన్నట్లు తెలిపారు.

ముగిసిన రుద్ర చండీ మహాయాగ పూర్ణాహుతి

నాగోలు: నాగోలు పరిధి శివపురికాలనీలోని శ్రీశైవ మహాపీఠం పీఠాధిపతి అత్తలూరి మృత్యుంజయ శర్మ ఆదేశం అనుసారంగా శ్రీదేవి శరన్న వరాత్రులలో విశాలక్షి అమ్మవారికి తొమ్మిది రోజులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ శైవ మహాపీఠం ప్రధాన కార్యదర్శి ఎంవీ మల్లికార్జున రావు, పూర్వ ప్రధాన కార్యదర్శి ములుగు హనుమంత రావు, శ్రీ శైవ మత ప్రబోధిని ప్రధాన సంపాదకులు ముదిగొండ చంద్రశేఖర్, శ్రీ శైవ మహాపీఠం ఆస్థాన పండితులు సంస్కృతాంధ్ర పండితులు ముదిగొండ అమర్నాథ్ శర్మ ఆధ్వర్యంలో సంపూర్ణ పర్యవేక్షణలో ముదిగొండ నాగరాజు శర్మ బ్రహ్మత్వమున చండీయాగం నిర్వహించారు. బుధవారం దేవాలయంలో శ్రీ రుద్ర చండీ మహాయాగ పూర్ణాహుతి ముగింపు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజల్లో శ్రీ శైవ మహాపీఠం పాలక సమితి సభ్యులు ఉదయ భాస్కర్, మల్లికార్జున్ రావు, ముదిగొండ వీరేష్ కాళహస్తి, ఎం చంద్రమౌళి, సిహెచ్ ఉమామహేశ్వర, ప్రసాద్, సురేష్ కుమార్, నిర్మల పాల్గొన్నారు.

దసరా కానుకల అందజేత



ఆర్థిసాయం అందజేస్తున్న సంక్షేమ సంఘ నాయకులు

చైతన్యపురి: దసరా పండుగ పురస్కరించుకుని చైతన్యపురి కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కార్మికులకు ఆర్థిక కానుకలు అందజేసినట్లు అధ్యక్షుడు మల్లె కృష్ణ మూర్తి తెలిపారు. కాలనీలో నిత్యం సేవలు అందించే పారిశుద్ధ్య, జలమండలి, ఎలక్ట్రికల్ సిబ్బంది మొత్తం 35 మందికి బుధవారం కానుకలు అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో రామారావు, చెన్నయ్య, రాజేంద్రప్రసాద్, రఘునాథ్‌రెడ్డి, శాస్త్రి, పార్థసారథి, సాల్మాన్ అజయ్‌పాల్, వెంకటరమణ, చంద్ర కుమార్ పాల్గొన్నారు.